## గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ ఎం. ఎస్. రామచంద్రరావు

## సివిల్ రివిజన్ పిటీషన్ నెం. 145/2010 మరియు 5081/2008

**ఉమ్మడి ఉత్తర్వు:**

ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి, కొత్తగూడెం లో ఒ. ఎస్. నెం. 3472007 లో పిటిషనరు కోర్టు నిర్ణీత రుణగ్రస్తుడు.

2. 3,31,100/- వడ్డీతో కూడిన ప్రామిసరీ నోట్ ఆధారంగా డబ్బు వసూలు చేయుట కోసం మొదటి ప్రతివాది అతనిపై దావా దాఖలు చేశారు.

3. దావా వేసిన తేదీ నుండి డిక్రీ తేదీ వరకు రూ .3,37,100 లను సంవత్సరానికి 12% చొప్పున వడ్డీతో పాటు చెల్లించవలెనని పిటిషనరు ను ఆదేశించుచూ, అసలు మొత్తం రూ.3,00,000 లపై డిక్రీ తేదీ నుండి చెల్లింపు తేదీ వరకు సాలుకు 6% వడ్డీ చొప్పున చెల్లించవలెనని ఏక పక్ష డిక్రీ (ఎక్స్ పార్టీ డిక్రీ ) తేదీ.17-03-2008 న జారీ చేయబడింది .రూ.9304 లను ఖర్చులు కూడా మంజూరుచేయబడినది.

4. పిటిషనర్ ఏకపక్ష డిక్రీని రద్దు చేయడానికి ఆర్డర్ IX రూల్ 13 సి. పి. సి. కింద ఐ. ఏ. నెంబర్ 1022/2008 ను దాఖలు చేశారు. దురదృష్టవశాత్తు, ఆ ఐ. ఎ. ను కూడా 24-10-2008న డిఫాల్ట్ కారణంగా రద్దు చేశారు.

5. ఐ. ఎ. నెం. 1022/2008 ను పునరుద్ధరించడానికి పిటిషనర్ ఐ. ఏ. నెం. 261/2009 ను దాఖలు చేశారు.

6. సింగరేణి బొగ్గుగనుల్లో ఉద్యోగి అయిన పిటిషనర్ జీతాన్ని జప్తు చేయడం ద్వారా డిక్రీని అమలు చేయాలని కోరుతూ డిక్రీ పొందిన మొదటి ప్రతివాదిచే ఈ.పి.నెం. 133/2008 దాఖలు చేయబడింది.

7. ఏకపక్ష డిక్రీని రద్దు చేయడానికి పిటిషనర్ దాఖలు చేసిన దరఖాస్తుపై నిర్ణయం తీసుకునేవరకు డిక్రీ అమలును నిలిపివేయాలని కోరుతూ పిటిషనర్ ఈ. ఏ. నెం. 328/2008 ను దాఖలు చేశారు.ఈ ఇ. ఏ. ను 18-07-2008న దాఖలు చేశారు . ఈ.ఎ.నెం.328/2008 ని నిర్వహించదగినది కాదు అనే కారణం పై 08-08-2008న కొట్టివేయబడినది.

8. దీనిని సవాలు చేస్తూ , సి.ఆర్.పి.నెం.5081/2008 ను పిటిషనర్ దాఖలు చేశారు.

9. ఈ రివిజన్ లో మొదటి ప్రతివాది /డిక్రీ హోల్డర్ కు నోటీసు ఇవ్వబడినప్పటికీ, అది 'క్లెయిమ్ చేయలేదు ' అను నివేదికతో తిరిగి వచ్చింది.పరిష్కరించిన చట్టపరమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని , సి.ఆర్.పి.నెం.5081/2008 లో డిక్రీ హోల్డర్ /10వ ప్రతివాదికి నోటీసు అందినట్లుగా భావించబడుతుంది.

10. ఆరు వారాలలోగా పిటిషనర్ 75,000/- రూపాయలను ఈ.పి. లో జమ చేసే షరతుపై సి.ఆర్.పి. నెం. 5081/2008 లోని సి.ఆర్.పి.ఎం.పి.నెం. 6736/2008 లో తేదీ 26-12-2008 న డిక్రీ అమలు నిలిపివేతను మంజూరు చేసినది.

11. సదరు ఉత్తర్వు జారీ చేసిన తేదీనాటికే ఈ వేతనం నుండి

కొన్ని రికవరీలు జరిగినట్లు వాదించుచూ అట్టి ఉత్తర్వు సవరణ కొరకు పిటిషనరు సి. ఆర్. పి. ఎం. పి. నెం. 1639/2009 ను దాఖలు చేసెను.

12. సి.ఆర్. పి. ఎం. పి. పెండింగ్ లో ఉండగా , సి.ఆర్.పి.నెం,5081/2008 లోని సి .ఆర్.పి.ఎం.పి.నెం.6736/2008 తేదీ 26-12-2008 నాటి మధ్యంతర ఉత్తర్వును పాటించని కారణంగా , ఐ. ఎ. నెం.261/2009 కొట్టివేయబడినది.

13. అయితే, సదరు ఉత్తర్వుకు చాలా ముందుగానే తేదీ 18-04-2009 న సి.ఆర్.పి.ఎం.పి.నెం.1639/2009 అనుమతించబడినది మరియు పిటిషనర్ యొక్క వేతనము నుండి రూ .1,00,000/-(లక్ష రూపాయలు) కన్నా ఎక్కువ రికవరీ చేయబడినదని ఈ కోర్టు పేర్కొన్నది మరియు తదుపరి ఉత్తర్వుల వరకు రికవరీ నిలుపుదల ఆదేశించినది.

14. దురదృష్టవశాత్తు, పిటిషనరు ఈ వాస్తవాన్ని కొత్తగూడెంలోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి దృష్టికి తీసుకురాలేదు మరియు సి.ఆర్.పి.నెం. 5081/2008లో రూ.75,000/- జమ చేయవలెనను ఉత్తర్వును పిటిషనరు పాటించలేదను ఊహాపై సదరు జడ్జి ఐ.ఏ.నెం.261/2009 ను కొట్టివేసెను . సి.ఆర్.పి.నెం.145/2010 లో పిటిషనరు దీనిని ప్రశ్నించెను.

15. సి.ఆర్.పి.నెం. 145/2010 లో డిక్రీ హోల్డర్ కు నోటీసు జారీ చేశారు."ఈ నోటీసు కూడా " "క్లెయిమ్ చేయని " నివేదిక తో తిరిగి

వచ్చింది.."అందువల్ల ఈ రివిజన్ లో కూడా డిక్రీ హోల్డర్ పై నోటీసు అందినట్లు భావించబడినది.

16. 26-12-2008 నాటి ఉత్తర్వులో ఈ కోర్టు రూ .75,000 జమ చేయవలెనని ఆదేశించినదానికన్న తన వేతనం నుండి రికవరీ ద్వారా ఇంతకు ముందే రూ.1,00,000/- పిటిషనరు చెల్లించినట్లు సి. ఆర్. పి. ఎం. పి. నెం. 1639/2009లోని 18-04-2009 తేదీ ఉత్తర్వు దృష్ట్యా మరియు ఐ.ఏ.నెం.169/2009 ను కొట్టివేస్తూ కొత్తగూడెం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి ఈ వాస్తవమును గుర్తించనందున (అతని దృష్టికి తీసుకురానందు వలన) కొత్తగూడెం ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి యొక్క ఓ.ఎస్.నెం.347/2007 లోని ఐ .ఏ.నెం.1022/2008 లోని ఐ.ఏ.నెం.261/2009 నందలి 06-08-2009 ఉత్తర్వు రద్దు చేయబడింది మరియు ఐ .ఏ.నెం.1022/2008 సదరు కోర్టు నకు పునరుద్ధించబడినది.

ఫలితంగా, సి.ఆర్.పి. నెం.145/2010 అనుమతించబడింది. ఎలాంటి ఖర్చులు లేవు.

17. సి.ఆర్.పి.నెం. 145/2010 అనుమతించబడినందువలన మరియు ఐ .ఏ.నెం. 1022/2008 కోర్టునకు పునరుద్దరించబడు నందువలన ఐ . ఏ. నెం. 1022/2008 పరిష్కరించబడువరకు ఒ . ఎస్. నెం. 347/2007 లో జారీ అయిన డిక్రీయొక్క అమలు ఉండదు.

18. అందువల్ల, సి.ఆర్.పి.నెం.5081/2008 కూడా అనుమతించ బడింది. ఈ ఉత్తర్వు కాపీ అందిన తేదీ నుండి ఆరు (06) వారాల లోపల

ఒ.ఎస్.నెం.347/2008లోని ఐ .ఏ.నెం.1022/2008 త్వరితగతిన తప్పనిసరిగా పరిష్కరించవలెనని క్రింది కోర్టు ఆదేశించబడినది . డిక్రీ హోల్డర్ ఇప్పటివరకు పిటిషనర్ నుండి వసూలు చేసిన మొత్తాన్ని సదరు దరఖాస్తు ఫలితానికి లోబడి ఉంటుంది లేదా ఈ దరఖాస్తును అనుమతించినట్లయితే, దావా ఫలితం ఉంటుంది. ఎలాంటి ఖర్చులు లేవు.

19. పర్యవసానంగా, వివిధ విషయములు పిటిషన్లు , ఏవైనా పెండింగ్లో ఉంటే, అవి ముగించబడినవి.

**న్యాయమూర్తి , ఎం. ఎస్. రామచంద్రరావు**

తేదీః 18-10-2016